## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు




ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 11 జులై, 2025 | పేజీలు :08

# భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి






## కలెక్టర్ అభిలాష అభినవ్

**ప్రజాపక్షం/బైంసా :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టర్ బాసర ఆలయాన్ని సందర్శించారు.అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలతో కలెక్టర్ ను సత్కరించారు.అనంతరం ఆలయ అభివృద్ధి పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర మాట్లాడుతూ,భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే రోజులో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.భక్తులకు శుద్ధమైన తాగునీరు,మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించాలన్నారు.క్యూలైన్లు,ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్,రద్దీ నియంత్రణపై అధికారులకు పలు సూచనలు చేశారు.భద్రత పెంచడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.అత్యవసర వైద్య బృందాలు,ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు బస సదుపాయాలు కల్పించాలని సూచించారు.గోదావరి స్నానఘాట్లాలను పరిశీలించిన కలెక్టర్,అక్కడ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఇంజినీరింగ్,పోలీసు అధికారులకు సూచించారు.లోతట్టు ప్రాంతాల్లో ఎవ్వరూ వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.భక్తులు బట్టలు మార్చుకునేందుకు తగిన గదులను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థాన వసతిగృహాన్ని కలెక్టర్ పరిశీలించి,మరమ్మత్తుల నిర్మాణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,ఇన్‌చార్జి డిఆర్‌డిఓ శ్రీనివాస్,తహసీల్దార్ పవన్ చంద్ర,ఎంపీడీవో అశోక్,పోలీసులు,ఆలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థినీ జూనియర్ కళాశాలలో చేర్పించాలి

## ఇంటర్ విద్యాబోర్డు ప్రత్యేకాధికారి ఒడ్డెన్న

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** పదవ తరగతి పాసైన విద్యార్థులను జూనియర్ కళాశాలలో చేరని విద్యార్థులందరిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేట్లుగా ప్రతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులందరూ ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జిల్లా సెషన్స్ ఆఫీసర్ ఒడ్డెన్న ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో ఇంటర్ విద్యాధికారి రవికుమార్ అధ్యక్షతన రాష్ట్ర ఇంటర్ బోర్డు నుంచి వచ్చిన జిల్లా ప్రత్యేకాధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడ్డెన్న మాట్లాడుతూ 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో పాసైన ప్రతి విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ బోర్డు కమీషనర్ ఆదేశాల మేరకు ఒడ్డెన్న నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో రెండు రోజుల నుండి పర్యటిస్తున్నారు. ప్రిన్సిపాల్‌లు తమ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అన్నింటిని సందర్శించి వివరాలను సేకరించాలన్నారు. ఏ విద్యార్థి ఎక్కడ చేరారు అనే సమాచారాన్ని తప్పనిసరిగా సేకరించాల్సి ఉంటుందన్నారు. ఇంకా ఇప్పటివరకు ఏ కళాశాలలో చేరని విద్యార్థుల జాబితాను తయారుచేసుకుని వారందరిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలను పొందించుకుని ఇంటింటికి తిరిగి అడ్మిషన్ చేయాల్సి ఉంటుందన్నారు. అడ్మిషన్ల డేటా మొత్తం ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నిక్షిప్తం చేయటంతో పాటు అడ్మిషన్ల ప్రక్రియ మొత్తం పూర్తి చేయాలని ఒడ్డెన్న ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ప్రతి కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెంచటంతో పాటు వంద శాతం విద్యార్థుల హాజరు శాతం ఉండేట్లు కృషి చేయాలని ప్రిన్సిపాల్‌లను ఆదేశించారు. కళాశాలకు హాజరు కానీ విద్యార్థి సమాచారాన్ని తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. అడ్మిషన్లు అయిన ప్రతి విద్యార్థి యు డైస్ రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.



# కఠిన నిబంధనలతో కొత్త పాఠశాలలకు అడ్డంకులు..

## ఇన్‌చార్జ్ డీఈఓల వ్యవహారంపై అనుమానాలు..

## కలెక్టర్ జోక్యం కోరుతున్న నూతన ప్రైవేటు పాఠశాల నిర్వాహకులు

**ప్రజాపక్షం/ వేములవాడ టౌన్:** రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ వ్యవహారం తీవ్ర విమర్శలకు గురవుతోంది. పాతికేళ్లుగా కనీస వసతులు లేకుండా, విద్యా వ్యాపారంగా నడుస్తున్న పాత పాఠశాలల పట్ల అధికారులు క్షమాశీలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి విరుద్ధంగా, నూతనంగా పాఠశాలలు ప్రారంభించాలనుకునే వారికి కఠిన నిబంధనలు విధించి అడ్డంకులు సృష్టిస్తున్నారని కొత్త నిర్వాహకులు ఆరోపిస్తున్నారు.

**పాత స్కూళ్లపై చర్యలు కరువు**

పాత పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ల్యాబ్, లైబ్రరీ, ఆట స్థలం వంటి మౌలిక వసతులు లేవని, పర్మిషన్ లేకుండా దశాబ్ద కాలంగా నడుస్తున్నా వాటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని నూతన స్కూల్ నిర్వాహకులు చెబుతున్నారు. కొందరు పాత స్కూల్ యాజమాన్యాలే ట్రస్మా అసోసియేషన్‌లో సభ్యులుగా ఉండి, కొత్త పాఠశాలలను లక్ష్యంగా చేసుకుని జిల్లా విద్యాశాఖపై ఒత్తిడి తెస్తున్నారని తెలుస్తోంది. ఈ ఏడాది జిల్లాలో సుమారు 10 కొత్త విద్యాసంస్థలు ప్రారంభ అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగా, అధికారులు ఎన్‌ఓసిలతో పాటు అదనంగా పత్రాలు కోరుతూ ప్రక్రియను జాప్యం చేస్తున్నారని సమాచారం. జీవో నెం.1 ప్రకారం అవసరమైన వసతులు కల్పించిన స్కూళ్లకే అనుమతులు ఇవ్వాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, అవే నిబంధనలు పాత విద్యాసంస్థలకు వర్తించకపోవడం ఆశ్చర్యకరమని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

**క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలి**

కొత్తగా పాఠశాలలు ప్రారంభించాలనుకునే నిర్వాహకులు తమ వసతులు సరిపోకపోతే తామే మూసేస్తామని స్పష్టం చేస్తున్నారు. పాత స్కూళ్లపై క్షేత్రస్థాయి తనిఖీలు జరిపి నిబంధనలు పాటిస్తున్నాయో లేదో చూసే బాధ్యత అధికారులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. కొన్ని పాఠశాలలు ఆసుపత్రుల మధ్యలో, మరికొన్ని వైన్ షాపుల పక్కన, ఇంకొక స్కూలు ట్రాన్స్‌ఫార్మర్ పక్కన, చీకటి గదుల్లో నడుస్తున్నాయని, ఎలాంటి సేఫ్టీ ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి పాఠశాలలో విశాలమైన ప్లే గ్రౌండ్, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు తరగతి గదికి డోర్లు, అగ్నిమాపక పరికరాలు ఉండాలని, అయితే పాత ప్రైవేటు విద్యాలయాల్లో ఈ ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రతి ప్రైవేటు పాఠశాలను క్షుణ్ణంగా పర్యవేక్షించి తనిఖీలను చేయాలని కోరుతున్నారు. ఈ పరిస్థితులపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని, విద్యా వ్యవస్థలో పారదర్శకత కోసమే ఈ పోరాటమని నూతన పాఠశాలల నిర్వాహకులు స్పష్టం చేస్తున్నారు.

# పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ప్రభుత్వాలు మారుతున్నా పంచాయతీ కార్మికుల బ్రతుకులు మారడం లేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి నిరంతరం పారిశుద్ధ్యం, రక్షిత వాటర్, వీధిలైట్లు, డంపింగ్ యార్డు చెత్త సేకరణ వంటి పనులను రోజువారీగా చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న పంచాయతీ కార్మికులకు రెండు నుంచి ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. వారి కుటుంబ పోషణ ఇబ్బందికరంగా మారిందని, అప్పులు చేసి ప్రజలకు సేవలు చేస్తున్నారన్నారు. మండల అదికారులు ప్రభుత్వం విడుదల చేసిన నిధులను వెంటనే పంచాయతీ కార్మికులకు చెల్లించాలని, లేని పక్షంలో ఎంపిడివో కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. గురువారం ఇల్లందకుంట, సిరిసేడు, , గడ్డివానిపల్లెలో గ్రామస్థాయి కమిటీలు వేసి అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఇల్లందకుంట అధ్యక్షుడిగా కొత్తూరు మొగిలి, సిరిసేడు అధ్యక్షుడుగా రేణిగుంట్ల రమాకాంత్, అధ్యక్షుడిగా మోతె రమేష్, గడ్డివానిపల్లి అధ్యక్షుడిగా కూకట్ల శ్రీనాథ్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు తెలిపారు.



## గీర్వాణి విద్యాలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలోగురుపౌర్ణమి వేడుకలు యోగా చార్యులు ప్రేమ్ సహన్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గురుపౌర్ణమి వేడుకను వేదవ్యాస మహర్షి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జరుపుకుంటామని, తన శిష్యుడైన దత్తాత్రేయకు హితబోధన చేయడం ఎలానో ఈ గురుపూజ చేయడం వలన ఉత్తమ భావాలు కలిగి సరైన మార్గంలో నడవడానికి పునాది వంటిదన్నారు. మున్ముందు ఉపయోగకరమైని విధ్యార్థులకు హితబోధన చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్, పాఠశాల కోఆర్డినేటర్లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విధ్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ప్రభుత్వాలు మారుతున్నా పంచాయతీ కార్మికుల బ్రతుకులు మారడం లేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి నిరంతరం పారిశుద్ధ్యం, రక్షిత వాటర్, వీధిలైట్లు, డంపింగ్ యార్డు చెత్త సేకరణ వంటి పనులను రోజువారీగా చేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న పంచాయతీ కార్మికులకు రెండు నుంచి ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడం సరికాదన్నారు. ఇల్లందకుంట అధ్యక్షుడిగా కొత్తూరు మొగిలి, సిరిసేడు అధ్యక్షుడుగా రేణిగుంట్ల రమాకాంత్, అధ్యక్షుడిగా మోతె రమేష్, గడ్డివానిపల్లి అధ్యక్షుడిగా కూకట్ల శ్రీనాథ్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

## అనారోగ్యంతో ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు మృతి...

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని మద్దిమల్ల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న వేణమాధవ్ రెండు రోజుల క్రితం అనారోగ్యానికి గురై ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం రోజు మృతి చేందారు. పాఠశాలలో తోటి ఉపాధ్యాయులతో, విద్యార్థులతో మంచి అనుబంధాన్ని కలిగివున్న వారు హఠత్తుగా మరణించడంతో విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురైయ్యారు. వారి మృత దేహానికి నివాళులు అర్పించిన మండల విద్యాధికారి తుమ్మ శ్రీనివాస్ అంతక్రియల కోసం 20 వేల నగదును తక్షణ సహాయం క్రింద అందించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ సిద్ధం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతిని:** స్థానిక సంస్థలు ఎప్పుడు నిర్వహించినా బిఆర్ఎస్ సిద్దంగా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం బిసిలకు రిజర్వేషన్ అమలు చేసి స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా చింతకుంటలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గంగుల మాట్లాడారు. అధికారమైనా, ప్రతిపక్షమైనా తెలంగాణ ప్రజల పక్షాన నిలిచేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే నన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మనోభావాలకు విరుద్దంగా పనిచేస్తుందని, వారి మనోభావాలు దెబ్బతింటే బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో అధికారులకు వందల సార్లు విన్నవించినా మొద్దు నిద్ర వీడడం లేదన్నారు. నగరంలో గత ప్రభుత్వంలో సీఎం కెసిఆర్ విడుదల చేసిన నిధులతో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని, అందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా కరీంనగర్‌లో కనీసం తట్టమొరం పోయలేదని దుయ్యబట్టారు. బైపాస్ రోడ్డు బొందలమయం చేశారన్నారు. ని ఇంది రమ్మ ఇండ్ల మంజూరు విషయంలో వివక్ష తగదన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై సమీక్షించాలన్నారు. మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణసమావేశంలో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్, జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్లు ఏనుగు రవీందర్, పొన్నం అనిల్ కుమార్, నాయకులు తదితరులున్నారు.

## వ్యక్తిత్వ వికాసమే భవిష్యత్తుకు బలమైన పునాది

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్ పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ అండ్ పిజి కోఎడ్, ఉమెన్స్ కళాశాలలలో నూతన విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బివిఆర్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వాగేశ్వరి కళాశాల రాష్ట్రస్థాయిలో విశిష్ట గుర్తింపు పొందిన విద్యాసంస్థగా నిలవడం గర్వకారణమన్నారు. ఇక్కడ చదువుకున్న ప్రతి విద్యార్థి ఉద్యోగం పొందడమే కాకుండా ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆశించారు. వ్యక్తిత్వ వికాసమే విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. విద్యారంభ సమయంలో ఇచ్చే ఓరియెంటేషన్ మార్గదర్శకత్వం విద్యార్థుల విద్యా ప్రస్థానానికి తొలి మెట్టుగా నిలుస్తుందన్నారు. వాగేశ్వరిలో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆశ, ఆత్మవిశ్వాసాన్ని




నింపేలా ఉన్నత గమ్యాలను చేరడానికి బలమైన ఆరంభంగా నిలిచిందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్స్ వేదికను ఉల్లాసభరితంగా , అందరి మన్ననలు అందుకున్నారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా హైదరబాద్ నుంచి జబర్దస్త్ ప్రోగ్రాం టీం సభ్యులు వినోదిని, గడ్డం నవీన్, అప్పారావులు హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలిచ్చి ఉత్సాహపరిచారు.

## వాణినికేతన్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ ఒరియెంటేషన్




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్‌లోని వాణినికేతన్ డిగ్రీ అండ్ పిజి కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని కళాశాల చైర్మన్ ఇలినాని దీపిక ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ఎన్ఎస్ఎస్ నేషనల్ అవార్డు గ్రహీత డా.మనోహరచారి మాట్లాడారు. విద్య ఒక శక్తివంతమైన సాధనమని, ఇంది మనోవికాసానికి బలమైన ఆధారంగా ఉండి సమాజంలోని అసమానతలను తొలగించేందుకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులు తమకు తాముగా ఒక కార్యచరణ ప్రణాళికను తయారు చేసుకుంటే ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమని చెప్పారు. కళాశాల డైరెక్టర్ జి.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ స్థాయిలో విద్యనే కాకుండా వినయం, సంస్కారం ,పట్టుదల వంటి విలువలు సైతం అవసరమన్నారు. వాటితోనే విద్యార్థి తన భవిష్యత్తును నిర్మించగలుగుతారన్నారు. ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పట్టుదల, అంకితభావంతో ముందుకెళితే ఏ విజయానికైనా దారి ఉంటుందన్నారు. వాణినికేతన్ విద్యాసంస్థలు గత 50 సంవత్సరాలుగా అందిస్తున్న సేవలను గుర్తుచేస్తూ విద్యార్థుల అభివృద్ధికి విద్యాసంస్థల పాత్రను వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ అబ్బురపరిచాయి. బిఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రశాంత్, ప్రముఖ సీనియర్ అధ్యాపకులు మోహన్ కృష్ణ, ప్రభాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్‌లో త్వరలో డిజిటల్ జూమ్ క్లాసులు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ప్రతి తరగతి గదిలో ఇంగ్లీష్ విద్యను డిజిటల్ (టివి) జూమ్ తరగతులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు సమితి బాద్యులు తెలిపారు. అందుకోసం విధ్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో విద్యాపీఠం పనిచేస్తుందని తెలిపారు. చిన్న పిల్లలకు ప్లే వే మెథడ్ ద్వారా విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు ఆవాల రాజారెడ్డి, కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిని అధ్యక్షుడు శీలం శ్రీనివాస్, కార్యదర్శి దాసరి రవీందర్, బుర్ర శివయ్య, చదువుకు కిరణ్ కుమార్ రెడ్డి, పాకాల రవీందర్‌రెడ్డి, మామిడి ఐలయ్య, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ తదితరులున్నారు.

## శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో గురుపౌర్ణమి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీభక్తాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం గురుపౌర్ణమి సంధర్బంగా ఆలయం ఆవరణలోని ఔదంబర వృక్షం(మేడి చెట్టు) వద్ద కర్ణాటక రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గానుగాపూర్ నుంచి తీసుకువచ్చిన శ్రీదత్తాత్రేయ స్వామి పాదుకలకు ఆలయ అర్చకులు శేషం వర ప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంధర్బంగా శ్రీగణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, శ్రీదత్తాత్రేయ స్వామి సహిత శ్రీభక్తాంజనేయ స్వామికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బొద్దుల రవీందర్, వేముల రవీందర్, పూసాల సతీష్, పారనంది చిరంజీవి, వొల్లాల బాపుశెట్టి, రమేష్, దూడపాక స్వామి, సుగుణ తదితరులున్నారు.

## సెయింట్ జార్జ్‌లో కౌన్సిల్ ఎన్నికలు

**ప్రజాపక్షం/కొత్తపలి:** కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో గురువారం విధ్యార్థి కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో విధ్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్, స్పోర్ట్స్ క్యాప్టెన్, డిప్యూటీ హెడ్ బాయ్, హెడ్‌గర్ల్, డిప్యూటీ స్పోర్ట్స్ కెప్టెన్లతో పాటు విధ్యార్థుల వివిధ విభాగాల లీడర్లను ఎన్నుకున్నారు. చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ముఖ్యపాత్ర పోషిస్తాయని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని సూచించారు. విధ్యార్థులకు ఈ దశలోనే ఎన్నికలపై అవగాహన కలిగించేందుకు , నాయకత్వ లక్షణాల ప్రాముఖ్యత బాధ్యతలను తెలియజేసేందుకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రియదర్శిని, నిరంజన్, ప్రసాద్‌రెడ్డి, సాంఘిక శాస్త్ర బృందం, విధ్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## శిరిడి సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల శ్రీషిరిడి సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసంధర్బంగా గురువారం ప్రత్యేక పూజలు, హోమం, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు గురుపౌర్ణమి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎరబెల్లి రాజేశ్వర్‌రావు, ఆలయ అధ్యక్షులు సంపత్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో తెలుగు, ఇంగ్లీష్ బోధించడానికి దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని మోడల్ స్కూల్‌లో గంటల ప్రాతిపదికన తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్ట్‌లను బోధించుటకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డి.అయిలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసే అభ్యర్థులు పిజిటి తెలుగు పోస్టుకు ఎంఏ (తెలుగు) బిఈడీ, పిజిటి ఇంగ్లీష్ పోస్టుకు ఎంఏ (ఇంగ్లీష్) బిఈడీ చేసి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, జిరాక్స్ పత్రాలను ఈ నెల 12 వరకు పాఠశాలలో అందజేయాలని సూచించారు. ఆ తర్వాత పాఠశాలలో జరిగే డెమో క్లాస్‌కు, ఇంటర్వ్యూకు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు. అభ్యర్థులు టెట్ అర్హత కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# రైతులు జాగ్రత్తలు పాటించాలి మండల వ్యవసాయ అధికారి

**ప్రజాపక్షం/ముత్తారం :** మండల రైతులు నారుమడులా పెంపకాల్లో జాగ్రత్తలు తప్పక పాటించాలని మండల వ్యవసాయ అధికారి అనూష అన్నారు. గురువారం ముత్తారం మండలం లోని ఓడేడ్, ముత్తారం గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో వ్యవసాయ అధికారి పర్యటిస్తూ వరి నారుమడులను సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా రైతులతో ప్రస్తుత పంట పరిస్థితుల గురించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. నారు ఆరోగ్యంగా పెరగడానికి యూరియా వేస్తున్నప్పుడు ఒక కిలో యూరియాకి రెండు గ్రాముల కార్బన్డిజం మాంకోజేబ్ మిశ్రమం మందును కలిపి పిచికారి చేయాలని అలాగే కాండం తొలుచు పురుగు భారీ నుంచి కాపాడుకోవడానికి కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున చల్లాలి అని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనీషా రైతులు పాల్గొన్నారు.



## పాశుపతి యాగానికి రావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఆహ్వానం

**ప్రజాపక్షం/వేములవాడ:** ధూప దీప నైవేద్య రాష్ట్ర అర్చక సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ తుల్జా భవన్ లో జూలై 14,15,16 తేదీల్లో నిర్వహించే పంచకుండాత్మక చండీ, కుబేర, పాశుపతి యాగానికి రావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఆహ్వాన పత్రికను గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ, గౌరవ అధ్యక్షులు మరింగంటి కొండమాచారి, ఉపాధ్యక్షులు బిటుకూరి గోపాలచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ రవికుమార్, గౌరవ సలహాదారు పంచరత్నాల మురళి, గౌరవ సలహాదారు పల్లి ప్రశాంత్ లు ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు.

## గురుపౌర్ణమి వేడుకలు

**ప్రజా పక్షం/ వేములవాడ:** వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్ లో గల సాయిబాబా ఆలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వారికి ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే తిప్పాపూర్ లోని సాయిబాబా ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి వేడుక సాయిబాబా ఆలయంలో ఘనంగా జరుగుతాయని భక్తులందరూ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారన్నారు. వారికి ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పోలాస నరేందర్, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, జోగిని శంకర్ , గోలి మహేష్, నాయకులు వాసాల శ్రీనివాస్, కృపాల్, సుంకపాక రాజు, దేవరాజు, పర్వేజ్, సందీప్, రాకేష్, కిరణ్, వినీత్, సాయి పటేల్, ఆలయ నిర్వాహకులు, సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం లోని ఓడేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్న కొమురయ్య సతీమణి పద్మ గత సంవత్సరం క్రితం మృతిచెందగా మృతురాలి ప్రథమ సంవత్సరికం కార్యక్రమం గురువారం స్వగ్రామం ఓడేడ్ గ్రామంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్ హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట కాల్వల మొగిలి,రత్న రమేష్, సంపత్ రావు,రత్న రవీందర్ తో పాటు తదితరులు ఉన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగ ఉపాధ్యాయుల జిపిఎఫ్ ఫైనల్, ఫార్ట్ ఫైనల్, సరెండర్ లీవుల బిల్లులు, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుల పెండింగ్ ఏరియర్స్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని టి ఆర్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ అన్నారు. గురువారం ఇల్లంతకుంట మండలం ప్రభుత్వ పాఠశాలలో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఉపాధ్యాయులు పిల్లల పెళ్లిళ్ల కొరకు, సొంత ఇంటి నిర్మాణం కోసం జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ జల్లులు క్లైమ్ చేసుకుని ఉన్నారు. గత రెండు సంవత్సరాలు గడుస్తున్న కానీ బిల్లులు ప్రభుత్వం విడుదల చేయకపోవడం బాధాకర మన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మూడు డి ఏ లను ప్రభుత్వం విడుదల చేయాలనీ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్టి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రెంటాల రమణారెడ్డి, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు పచ్చిమట్ల అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వెల్దికుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/చొప్పదండి:** పట్టణంలోని సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకి సేవ, అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. భక్తులు సాయి దర్శనానికి భారీగా పోటెత్తారు. ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యే సత్యంను ఘనంగా సన్మానించారు. ఆలయ కమిటీ తరపున సాయి చిత్రపట మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి గుర్రం భూంరెడ్డి, మాజీ కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య, మాడూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, దండె లింగన్న, దూస రాము, కటకం మల్లిఖార్జున్, కొల్లూరి ఆనందం, తాటిపల్లి అంజయ్య, కొత్తపెల్లి లక్ష్మణ్‌బాబు, గుర్రం చంద్రారెడ్డి, మంచికట్ల మల్లేశం, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, ట్రస్టు సభ్యులు నలుమాచు రామకృష్ణ, మంద అంజయ్య తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం :** గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గురువారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. ముత్తారం మండలంలోని మైదంబండ ప్రధాన రహదారిపై ప్రైవేట్ స్కూల్ బస్సు కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీ కొట్టిన ప్రమాదంలో పలువురు కూలీలు గాయపడ్డారు. ఈప్రమాదంలో గాయపడి కరీంనగర్ సిటీ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న సగర్ల కీర్తనను మెడికేర్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న కొండవెన మానస, సిద్ధి ఉమాదేవి, చొప్పటి రాధ ,కలవేన కోమలను పరామర్శించి ,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదబాదితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కోరారు. వారి వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రావు, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు నూనె కుమార్, తాత బాలు తో పాటు తదితరులున్నారు

## పర్యావరణ పరిరక్షణ... మనందరి బాధ్యత

**–ప్రజాపక్షం/వీర్నపల్లి:** పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని, ''అమ్మకోసం ఒక మొక్కపెంచాలి పక్కా'' అని చందర్తి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ ఖలీలుద్దీన్ అన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం వీర్నపల్లి మండలం గర్జనపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరి రక్షణ కోసం సందర్భం ఏదైనా గుర్తింపుగా మొక్కలు నాటాలన్నారు. విద్యార్థులతో కలిసి వివిధ రకాల మొక్కలు పాఠశాల ప్రాంగణంలో నాటారు. విద్యార్థులు భవిష్యత్ తరాల సంక్షేమం కోసం ఇప్పటినుంచి విరివిగా మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించే భాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగళ శ్రీనివాస్, గజన్, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ వేణు, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్, ఉపాధ్యాయులు బలరాం, మంజుల, శ్రీనివాస్, కవితతో పాటు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో చైల్డ్ టీం సభ్యుల అధ్యయనం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లె అంగన్‌వాడీ సెంటర్‌లో గ్లోబల్ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ ది చైల్డ్ టీం సభ్యులు పిల్లల రోజువారీ కార్యక్రమాలు, బాలింతలకు చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో అంగన్‌వాడీ సెంటర్‌లో అనేక కార్యక్రమాలు చేపడతామని తెలుపుతూ అంగన్‌వాడీ టీచర్, తల్లులకు తగిన సలహాలు సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో సిడిపిఓ సుగుణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శిరీష, ఫ్రీ స్కూల్ నితిన్, అంగన్‌వాడీ టీచర్ సోమ సంధ్యారాణి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి సన్మానం

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాస పూర్ణిమ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయురాలు సందుగుల శ్రీదేవిని ఘనంగా సన్మానం చేశారు. విద్యార్థులచే వారి మాతృమూర్తులకు పాదపూజను చేయించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కరుణ, శ్రీదేవి, శ్రీలత, మెహరున్నీస, మంగ అజయ్ కుమార్, సమత, మమత పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు ఉదయం జ్ఞాన సరస్వతి అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, భాష్యం నవీన్ కుమార్‌లు భక్తులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవలు అశేఖ భక్త జనసంద్రంలో నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారి పల్లకి సేవలో తరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

## ఖర్చు చేసిన నిధులపై పూర్తి సమాచారం ఇవ్వండి

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని పోతారం గ్రామంలో 2018 నుండి 2025 జూన్ వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల, ఖర్చుల వివరాలు తెలపాలంటూ కారంగుల సురేష్ సమాచార హక్కు చట్టం ద్వారా గ్రామ కార్యదర్శికి దరఖాస్తు చేశారు. 2018 నుంచి 2025 జూన్ వరకు ప్రతి సంవత్సరం గ్రామంలో ఏఏ అభివృద్ధి పనులు చేపట్టారు.వాటికి సంబంధించిన ఖర్చులతో పాటు పూర్తి సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు.

## మంథనిలో రోడ్డు ప్రమాదం: ఇద్దరికీ తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథనితాడిచర్ల ప్రధాన రహదారిలో రచ్చపల్లి గ్రామ కమాన్ వద్ద ఈరోజు రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిసిన వివరాలు మల్హర్రావు మండలం తాడిచర్లకు చెందిన ఇద్దరు యువకులు బైక్పై వెళ్తున్నారు. అదే సమయంలో ఇసుక లోడ్తో ఉన్న లారీ వేగంగా వచ్చి వారిని ఢీకొట్టింది. ప్రమాదంలో బైక్పై ఉన్న ఓ యువకుడి కాలుకు తీవ్ర గాయాలవగా మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని ప్రైవేట్ వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

## ఘనంగా కెకె జన్మదిన వేడుకలు...

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాజన్నసిరిసిల్ల జిల్లా నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్స అందిస్తున్న ఆర్ఎంపిలపై దాడులు సరికాదు

**ప్రజాపక్షం/కరీంనగర్:** తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విస్తృత తనిఖీల పేరుతో గ్రామీణ ప్రాథమిక వైద్యులపై జరుగుతున్న దాడులు ఆందోళనకరంగా మారాయని ఆర్ఎంపి, పియంపిల సంఘం నేతలు అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జోనల్ అధ్యక్షుడు దొంతుల మనోహర్, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కోశాధికారి కాసం రవీందర్‌రెడ్డిలు మాట్లాడారు. ప్రజలకు రాత్రింబవళ్లు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న తమపై నకిలీ వైద్యులంటూ ముద్ర వేయడం సరికాదన్నారు. కేసుల ముప్పుతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ ప్రజలకు తాము చేస్తున్న సేవలను గుర్తించి కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణ ఇచ్చారని గుర్తు చేశారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలెవ్వరూ తమ సమస్యలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తమ సేవలను గుర్తించిన సీఎం కెసిఆర్, ఆ పై ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మేనిఫెస్టోలో తమకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చినా అమలుకు నోచుకోలేదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో టిబి, పోలియో, ఎయిడ్స్ వంటి వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ప్రజలను ఆరోగ్యపరంగా చైతన్యవంతులను చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని కమ్యూనిటీ పారామెడికల్ శిక్షణను పునః ప్రారంభించి శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు జారీ చేయాలని, మిగిలిన వారికి శిఓణ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బెజ్జంకి రవీందర్, ఎథిక్స్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రభాకర్ రెడ్డి, అధికార ప్రతినిధి కుసుమ శంకర్, కరీంనగర్ జిల్లా మీడియా కో ఆర్డినేటర్ కొమ్ము గణేష్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ మూర్తి తదితరులున్నారు.

## దేవుడి ప్రతి రూపమే గురువు

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** దేవుడి ప్రతిరూపమే గురువని, గురువుకు సేవ చేస్తే చాలని ఆయన అన్ని చూసుకుంటాడని శ్రీ శ్రీ సద్గురు స్వామి సమర్థ మహారాజ్ అన్నారు గురుపౌర్ణమి ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లాలోని సద్గురు స్వామి సమర్థ మహారాజ్ ఆశ్రమానికి జగిత్యాలకు చెందిన నీలం దశరథ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం మహిళలు, భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. స్వామిని దర్శించుకున్న వారిలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, శోభా, నాగరాజు, వంగల కిషన్, ధనుంజయ్, ఉన్నారు.

## వసతి గృహాలు పరిశీలించిన మలేరియా బృందం

**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలంలోని వసతి గృహాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మలేరియా బృందం గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మలేరియా బృందం కెజిబివి బాలికల వసతి గృహం, మోడల్ స్కూల్ గృహంతో పాటు ఎస్సీ బాలుర వసతి గృహాల్లో పరిశీలించారు. దోమల ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ప్రభాకర్, హోమియోపతి డాక్టర్ సంధ్యారాణి, మలేరియా బృందం పాల్గొన్నారు.

## కరీంపేటలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని కరీంపేట గ్రామంలో ఎంపిడివో కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గత సంవత్సరం కరీంపేటలో డెంగ్యూ, మలేరియా కేసులు అధికంగా నమోదు కావడంతో ముందస్తుగా ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ప్రభాకర్, మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులున్నారు.

## ఆర్‌డిఓకు బిసి సంఘం నేత దొగ్గలి శ్రీధర్ సన్మానం

**ప్రజాపక్షం/కరీంనగర్:** గురుపౌర్ణమి పురస్కరించుకుని తన గురువు అయిన కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్‌ను బిసి సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ సన్మానించారు. ఆయన కార్యాలయంలో ఆర్డీవోకు శాలువాతో సన్మానించి స్వీటు తినిపించి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగిందని శ్రీధర్ తెలిపారు. తల్లిదండ్రులు తమకు జన్మను ప్రసాదిస్తే జ్ఞానభిక్షతో మనలోని అజ్ఞాన తిమిరాన్ని పారద్రోలి జీవితాన్ని వెలుగు వైపు నడిపించే సారధులు గురువులని పేర్కొన్నారు. అజ్ఞానం అనే చీకటి నుంచి జ్ఞానం అనే వెలుగు వైపు నడిపించే ఆధ్యాత్మిక గురువు లని తెలిపారు.

## ఎంఎల్‌సి రమణను కలిసిన జర్నలిస్టులు

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు అనంతరం గురువారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎల్ రమణ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి, మోమెంటోను అందజేశారు. నూతన కార్యవర్గానికి ఎంఎల్‌సి రమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రమణ పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగిత్యాల ఎస్‌కెఎన్ఆర్ డిగ్రీ కళాశా ల60 సంవత్సరాలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. జగిత్యాల పట్టణ యావర్ రోడ్డు విస్తరణ యుద్ధ ప్రతిపాదకనతో వెనువెంటనే పూర్తిచేయాలని కొండగట్టు దేవస్థానం జగిత్యాల జిల్లా లోనే అతి పెద్ద దేవాలయమని కొండగట్టు దేవాలయ అభివృద్ధి మరియు గత ప్రభుత్వం ఇచ్చిన గతంలో ఉన్న జీవోలు అన్ని అమలు చేయాలని అదనంగా పనులు చేపట్టాలని ఎంతమేరా ఫండ్ వచ్చిందని ఎంత వరకు పనులు జరిగిన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ద్యావర సంజీవరాజు, కార్యదర్శి మేన్నేని రవీంధర్‌రావు, ఉపాధ్యక్షులు రాగం రమేష్, కోశాధికారి మేనేని శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రేణిగుంట శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, పిప్పిరి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముద లింగారెడ్డి, కార్యవర్గ సభ్యులు మాకు రాజులింగం, గుగ్గిళ్ల సత్యనారాయణ, భూమి వేణు మాధవ్, గోపిడి నరేందర్‌రావు, కొప్పుల శ్రీధర్, ఎండీ ఆజం, మాణిక్యం గంగాధర్‌లు పాల్గొన్నారు

## గిట్ల జనార్ధన్ రెడ్డి 87 జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథని మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు గిట్ల జనార్ధన్ రెడ్డి 87 జయంతి వేడుకలు ఘనంగా చేసుకోవడం జరిగింది. మంథని మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఎక్కడైతే ఒక గొప్ప వ్యక్తులు ఉంటారో ఎక్కడైతే ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేస్తారో ఆ వ్యక్తుల విగ్రహాలు నెలకొల్పి వారి గురించి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని చెప్పి మరి గురువారం గిట్ల జనార్ధన్ రెడ్డి 87వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తగరం శంకలాల్,కనవేనా శ్రీనివాస్ యాదవ్,మంథని లక్ష్మణ్, ప్రకాష్ రెడ్డి, ఆరెపల్లి కుమార్, కాయితి సమ్మన్న, వేల్పుల గట్టయ్య,ఆకుల రాజబాపూ, పుప్పాల తిరుపతి, యాకూబ్, సమ్మయ్య, గొబ్బూరి వంశీ, పిల్లి సత్తయ్య, మల్లేష్, ఇర్ఫాన్, జావిద్, ధర్మారం, సంతు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెప్రకృతి నిలయం వికృతం..!!



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలోని దుమాల గ్రామంలో ఉన్న మద్యపాన ప్రియులకు పల్లెప్రకృతి నిలయం అడ్డాగా మారుతోంది.గేట్లకు తాళాలు వేయకపోవడంతో అదే అదునుగా బీరుసీసాలు తాగి పడవేసిన దృశ్యాలు మీడియాకు దర్శనమిచ్చాయి. లక్షలు వెచ్చించి నిర్మించినా పల్లెల్లో ప్రకృతి నిలయాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గేటుకు తాళం వేయకపోవడం,వాచ్‌మెన్‌ను నియమించక పోవడంతో ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయన్నారు. ఇష్టానుసారంగా పల్లెప్రకృతి అందాలు పర్యటకులకు ప్రశాంతనిలయంగా ఉండేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. ఎల్లారెడ్డిపేటలో సైతం కోనోకార్పస్ చెట్ల వలన ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయని తెలిసినా వాటిని తొలగించడం లేదంటున్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చీకటి సమయంలో బీరు, మద్యం సీసాల బాటిళ్ళు త్రాగి అక్కడే వదిలేసి వెళ్ళడంతో ప్రజలు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డిపేటలో ఓపెన్‌జిమ్ పరికరాలు మరమ్మత్తులు చేయాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ప్రయోజనం లేకుండా పోతుంది.పాలకవర్గం లేకున్నా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. పల్లె ప్రకృతి నిలయాలపై నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామని అంటున్నారు.దీనిపై దుమాలలో ఉన్న ఘటన పై గ్రామకార్యదర్శి మహేందర్‌కు ప్రజాపక్షం వివరణ కోరగా తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు చేపడతామని అన్నారు.

## ధరూర్ ప్రభుత్వ పాఠశాలకు కుర్చీలు అందజేత

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు కూర్చోవడానికి కుర్చీలు అందజేత. ధరూర్ గ్రామానికి చెందిన గంగా శివ తన తండ్రి గంగా నారాయణ గత ఆరు సంవత్సరాల క్రితం మరణించగా తన తండ్రి జ్ఞాపకార్థంగా గురువారం రోజున ధరూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలకు అందజేశారు. తండ్రి జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలకు తన వంతు సహకారం అందించిన గంగా శివ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సురేందర్, మహేష్, మహిపాల్, చిట్టి, శేఖర్, గంగాధర్, వినోద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాపక్షం/మల్యాల :** మల్యాల మండలం కొండగట్టు 11 కెవి విద్యుత్ ఫీడర్ పరిధి లో శుక్రవారం చెట్ల కొమ్మలు తొలగించనున్నందున విద్యుత్ సరఫరా ఉదయం 08:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు ఏ డి ఈ మహేందర్ పత్రిక ప్రకటనలో తెలిపారు.దీని వలన తాటిపల్లి సబ్ స్టేషన్ పరిధిలో తాటిపల్లి,లంబాడి పల్లి గ్రామాలవ్యవసాయబావులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, ఏడిఈ వివరించారు.

## పోచమ్మ బోనాల ఉత్సవం

**ప్రజాపక్షం/జగిత్యాలటన్:** జగిత్యాల పట్టణంలోని బేడ బుడిజంగాల కాలనీలో గురువారం ఆషాడమాసం సందర్భంగా పోచమ్మ బోనాలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తి నృత్యాలతో ఆహ్లాదపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొరా భూమగౌడ్, బండ శంకర్, బేడా బుడిగజంగం సంఘ అధ్యక్షులు చెన్నూరి వెంకటయ్య, భాస్కర్‌రావు, రాజేశ్వర్‌రెడ్డి, రవీంధర్, మల్లారెడ్డి, అజయ్‌గౌడ్, రవీంధర్‌రావు, విజయ్, పర్వతం జనార్దన్, సిరిగిరి సారయ్య, సిరిగిరి వెంకటయ్య, పర్వతం ప్రసాద్, నూనె కనకయ్య, పర్వతం చంద్రయ్య, మోతె సమ్మయ్య తదితర నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రజలు కన్నెర్రజేస్తే కాంగ్రెస్ కాలగర్భంలో కలిసిపోతుంది

**ప్రజాపక్షం/మల్లాపూర్:** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజల్ని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పై రాష్ట్ర ప్రజలు రైతాంగం తీవ్ర ఆక్కసుతో ఉన్నారని ప్రజలు కన్నెర్ర చేస్తే చూస్తుండగానే కాంగ్రెస్ ప్రభుత్వం కాలగర్భంలో కలిసిపోతుందని బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత తో కలిసి ఇరువురు ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు స్థానిక నంది చౌరస్తా నుండి ర్యాలీగా బయలుదేరి హనుమాన్ ఆలయం మీదుగా కొత్త బస్టాండ్ నుండి పార్టీ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున బయలుదేరారు. అనంతరం కెఎంఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, 89 కేసులు ఉండి, ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన వ్యక్తి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ఇన్ని కేసులు ఉన్న వ్యక్తి రాష్ట్రాన్ని పరిపాలించడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాముకాటుతో ముగ్గురు విద్యార్థులు చనిపోతే కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు చుట్టపు చూపుగా వచ్చి విందులు చేసుకొని వెళ్లిపోయారని గుర్తు చేశారు. ప్రజలు ఆదరిస్తేనే నాయకులవుతారని, అంతేతప్ప వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఆడుకుంటే కన్నెర్ర చేస్తే కాలగర్భంలో కలిసిపోతారని ఎమ్మెల్సీ రమణ అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ జాన్సన్ నాయక్, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ పీఏసీఎస్ చైర్మన్ నర్సారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు లింగస్వామి, సీనియర్ నాయకులు డీలర్ మల్లయ్య, కాటిపల్లి ఆదిరెడ్డి, శరత్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# కోటి మంది మహిళల ఆర్థిక పురోగతికి ప్రభుత్వం కృషి

### కళాజాతలో ఆటపాటలతో కళాకారులు

**ప్రజాపక్షం / దండేపల్లి, హాజీపూర్ :** మహిళలంతా ఆర్థికంగా ఎదగాలని, వడ్డీ లేని రుణాల ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని కళాకారులు తెలిపారు. గురువారం హాజీపూర్, దండేపల్లి మండల కేంద్రాలలో ఇందిరా మహిళా శక్తి సంబరాల సందర్భంగా, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం ఆధ్వర్యంలో ఆటపాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను అందించి



ప్రభుత్వం ఆర్థికంగా ప్రోత్సహిస్తోందన్నారు. మహిళలు స్వావలంబిగా ఎదగడానికి ఇది దోహదపడుతోందని, శక్తివంతమైన సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాజాత టీం లీడర్ ముల్కల మురళి, మామిళ్ల లచ్చన్న, వెల్తురు పోశం, కొప్పర్తి సురేందర్, బీర్పూర్ శ్రీనివాస్, గొడిసెల కృష్ణ, కాసిపేట సంతోష్, చేగొండ నిరోషా యాదవ్, ఐకెపి సీఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## దోమలతో జాగ్రత్త !



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని వడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ పరిధిలోని దర్బేతాండ లో మండల వైద్య బృందం చే మెడికల్ క్యాంపు నిర్వహించామని హెల్త్ సూపర్వైజర్ పవర్ రవీందర్,తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో రాపిడ్ ఫీవర్ సర్వేని నిర్వహించామని తెలిపారు.అనంతరం డ్రై డే ని పాటించాలని వ్యక్తిగత పరిశుభ్రత పై డెలివరీ సమయంలో తీసుకునే జాగ్రత్తలు దోమలతో వచ్చే రోగాలతో జాగ్రత్తగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఎప్పటికప్పుడు చెత్త లేకుండా చూడాలని వర్షాకాలంలో వచ్చే అంటూ వ్యాధులపై అవగాహన కల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది సంతోష్,జగదీశ్వర్ రెడ్డి,మౌనిక,ఏఎన్ఎం సంగీత,ఆశ కార్యకర్త సంధ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 22న నిర్మల్‌లో మానవ హక్కులపై అవగాహన

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నేషనల్ రైట్స్ మూమెంట్ మానవ హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22న నిర్మల్‌లో ప్రజలకు మానవ హక్కులపై అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక సదస్సును నిర్వహిస్తున్నట్లు నిర్మల్ జిల్లా చైర్మన్ సోఫీ మొహమ్మద్ ఇమ్రాన్ గురువారం రోజున నిర్మల్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఈ ముఖ్యమైన క నేషనల్ రైట్స్ మూమెంట్ జాతీయ అధ్యక్షుడు ఎంపి రాజేష్ ఆచార్య,అలాగే జాతీయ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మొహమ్మద్ సాహిల్ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు.నిర్మల్ టిఎన్జీవో భవనంలో జరిగే అవగాహన సదస్సులో ప్రజలు పాల్గొని మానవ హక్కుల గురించి తెలుసుకోవాలని,ఈ అవగాహన సదస్సున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సోఫీ మొహమ్మద్ ఇలియాస్,జిల్లా ఉపాధ్యక్షుడు షరీఫ్ బిన్ హాది,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసాక్ అలీ,జిల్లా సెక్రటరీ ఇర్ఫాన్ ఖాన్ తదితరులు పాల్గొంటారు.

## అమ్మ ఫౌండేషన్ ద్వారా అనాథలకు సాయం

**ప్రజాపక్షం / దండేపల్లి :** దండేపల్లి మండల కేంద్రానికి చెందిన మంద రాజు ఆరు నెలల క్రితం ప్రమాదంలో మరణించగా, కొద్ది కాలానికే అతని భార్య అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో వారి కుమార్తె అనాథగా మిగిలింది. ప్రస్తుతం ఆమె నాన్నమ్మ సంరక్షణలో జీవనం సాగిస్తున్న నేపథ్యంలో, గురువారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహాయంతో సేకరించిన రూ.17 వేల నగదును ఆ పాపకు అందజేశారు. ఇలాంటి మరొక సంఘటనలో, కన్నెపల్లి గ్రామానికి చెందిన బెస్త మహేష్ ఇటీవల రోడ్డుప్రమాదంలో మరణించగా, ఆయనకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. వారి కుటుంబానికి మూడునెలల పాటు సరిపడే నిత్యవసర సరుకులను దాతల సాయంతో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ స్థాపించి నేటికి సంవత్సరం పూర్తవుతోంది. దాతల సహాయంతో



సేకరించిన నగదు, నిత్యవసర వస్తువులను నిరుపేదలకు అందజేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు కట్ట వెంకటేష్, రవి అయ్య, అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు చిన్నవేణి భానుప్రసాద్, అల్లంల కుమారస్వామి యాదవ్, ముఖ్య సలహాదారుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, గడికొప్పుల సురేందర్, బందెల రవి గౌడ్, జిల్లపల్లి వెంకటేష్, కారోబార్ శ్రీధర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడ్ని తొలగించాలి

**ప్రజాపక్షం/ మంచిర్యాల :** కోటపల్లిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన బాలికల పాఠశాలలో విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న ప్రధానోపాధ్యాయుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, వెంటనే సస్పెండ్ చేసి, శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని అన్నారు. గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినిల పట్ల ఇలాంటి అనుచిత ఘటనలు జరుగుతున్నట్టు వెలుగు చూస్తుండడం దురదృష్టకరమని, ముఖ్యంగా సదరు ప్రధానోపాధ్యాయుడు విద్యార్థినులతో అసభ్యంగా మాట్లాడడం, తాకరాని చోట తాకడం వంటి చర్యల ద్వారా మానసికంగా, శారీరకంగా బాధలు కలిగించడాన్ని ఖండించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, పాలనాధికారి, ఐటిడిఓ పిఓ స్పందించి, బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళా ప్రధానోపాధ్యాయురాలను నియమించాలని సూచించారు.

## ట్రాక్టర్లపై ఆధారపడి జీవిస్తున్న వారికి ఉపాధి కల్పించాలి

**ప్రజాపక్షం/చెన్నూరు :** గత 5 రోజులుగా ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్స్ కార్మికులు గోదావరిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలంటూ నిర్వహిస్తున్న సమ్మెకు సిపిఎం పార్టీ నాయకులు మద్దతుగా నిలిచారు. బతుకమ్మ వాగులో మాత్రమే నిర్వహిస్తున్న ఇసుక క్వారీలో ప్రస్తుతం మట్టి మరియు నల్లటి దుమ్ముతో ఉండడం మూలంగా ఇల్లు నిర్మాణంలో నాణ్యత లేదని ప్రజలు ఇసుకను తీసుకోవడం లేదని తర్వాదా ట్రాక్టర్లను నడిపిస్తూ పొట్ట నింపుకుంటున్న ట్రాక్టర్ యజమానులకు, కూలీలకు పనికి తగ్గ ప్రతిఫలం అందడం లేదని, దీని వల్ల బ్యాంకుల్లో అప్పులు తీసుకొని ట్రాక్టర్లు తెచ్చుకుని, స్వయం ఉపాధి పై ఆధారపడి జీవిస్తున్న ట్రాక్టర్ యజమానులు, కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని, ట్రాక్టర్లపై సుమారు 400 కుటుంబాలు ఆధారపడి జీవిస్తుండగా ఈ ఉపాధి పోవడం మూలంగా వీరు రోడ్డున పడాల్సి వస్తుందని, గోదావరి నదిలో ఇసుక క్వారీ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపాధితో పాటు తక్కువ ధరకే నాణ్యమైన ఇసుక అందుతుందని, పట్టణ కేంద్రంలో అధికారులు ఏర్పాటు చేస్తున్న సాండ్ బజారు మూలంగా ప్రజలపై ఒక్కొక్క ట్రాక్టర్‌కు వెయ్యి రూపాయల నుంచి రెండు వేల రూపాయలు అదనపు భారం పడకుండా ట్రాక్టర్లపై ఆధారపడి జీవిస్తున్న వారి ఉపాధి పోకుండా చూడాల్సిన బాధ్యత పాలకవర్గం, అధికార యంత్రాంగంపై ఉన్నదని, ఇప్పటికైనా ట్రాక్టర్ యూనియన్ నాయకులు,డ్రైవర్లు, కూలీలు చేస్తున్న న్యాయమైన సమ్మెకు గౌరవించి చెన్నూరు గోదావరిలోని ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఏరియా కార్యదర్శి బోడెంకి చందు, ఏరియా కమిటి సభ్యుడు కావిరి రవి, నాగజ్యోతి, బోండ్ల సరిత, సిడం సమ్మక్క, బోయరె రమాదేవి, ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్స్, తదితరులు పాల్గొన్నారు.

## టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్‌లో క్విజ్ పోటీ

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని ముస్లిం ఏక్తా సంఘం మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించే దిశగా కృషి చేస్తోందని,పోటీలు నిర్వహించి,ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులు అందజేశారు. టైలరింగ్ నేర్చుకున్న ప్రతి ఒక్కరికీ టైలరింగ్ కోర్సు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ప్రతి మహిళ శ్రద్ధగా చదువుకుని అన్ని వ్యాపార రంగాలలో ముం దుకు సాగాలని అధ్యక్షుడు బాసిర్ అలీ తెలియజేశారు. మహిళా విద్యార్థులకు స్పీచ్ కాంపిటీషన్ నిర్వహించి అవార్డులు అందజేశారు. మౌలానా అలీమ్ మాట్లాడుతూ,ప్రతి మహిళ లోకంతో పాటు పరలోకం గురించి కూడా ఆలోచించి,భక్తిశ్రద్ధలతో అల్లాను ఆరాధించాలని సూచించారు. టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు అధ్యక్షుడు షేక్ ముజాహిద్‌కి సన్మా నం చేశారు.ముఖ్య అతిథులుగా మౌలానా అలీమ్, గుల్జార్ మస్జిద్ అధ్యక్షుడు



బషీర్ అలీ,కాంగ్రెస్ పార్టీ డీసీసీఉపాధ్యక్షులు అజార్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ జునైద్ మైమన్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాందేడపు చిన్ను,అధ్యక్షుడు షేక్ ముజాహిద్,ఉపాధ్యక్షులు సాజిద్, ప్రధానకార్యదర్శిఅల్మాస్,అఫ్రోజ్‌భాషాఖాన్, జుబేర్, ఫాజిల్ హాష్మి, ఇమ్రాన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి, ప్రేమగా పెంచాలి



**ప్రజాపక్షం / కాసిపేట :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని ప్రేమగా సంరక్షించాల్సిన అవసరం ఉందని కాసిపేట మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. గురువారం వనం మహోత్సవంలో భాగంగా కాసిపేట నుండి మామిడిగూడెం గ్రామ రోడ్డుకు ఇరువైపులా ఎంపిడిఓ సత్యనారాయణ సింగ్ తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొక్కలే మన మానవ మనుగడకు ఆధారమని, భూమికి అందమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ షేక్ సఫ్దర్ అలీ, ఎపిఒ నవీన్ కుమార్, ఎస్ఆర్ సహాయకుడు ఏ లక్ష్మీనారాయణ, పంచాయితీ కార్యదర్శి శ్వేత, టిఎలు, ఎఫ్ఎలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పనితీరుకు ప్రశంస



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సింగరేణి అభివృద్ధిలో విశేష పాత్ర పోషిస్తున్న ఉద్యోగుల పనితీరును బట్టి సంస్థ వారిని బహుమతులతో పాటు ప్రశంసిస్తుందని డిజిఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్ అన్నారు. గురువారం జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పర్సనల్ విభాగంలో పనిచేస్తున్న కె. శ్రీధర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్‌కె 6 గని ఉద్యోగుల సర్దుబాటు విషయంలో శ్రీధర్ చూపిన నైపుణ్యం ప్రశంసనీయం. అటువంటి ప్రతిభావంతులను సంస్థ ప్రోత్సహిస్తుంది. ఉద్యోగులంతా తమ పనితీరును మెరుగుపరచుకొని అత్యుత్తమంగా పనిచేయాలని కోరుతున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివై పిఎం వి. దేవేందర్ రెడ్డి, సీనియర్ పిఓ పి. కాంతారావు, పర్సనల్ విభాగ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 12న ఖానాపూర్‌లో మెగా జాబ్ మేళా

**ప్రజాపక్షం / జన్నారం :** ఖానాపూర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన లక్ష్యంగా ఈ నెల 12న ఖానాపూర్‌లో మెగాజాబ్ మేళానిర్వహించనున్నట్టు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. శనివారం ఖానాపూర్‌లోని ఎఎంకె ఫంక్షన్ హాల్‌లో ఈ మేళా బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో జరుగనున్నది. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ జన్నారం మండల అధ్యక్షుడు రాజారాం రెడ్డి నాయకత్వంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జాబ్ మేళా రాజకీయాలకు అతీతంగా నిర్వహించబడుతోంది. నిరుద్యోగ యువత తమ ప్రతిభను ప్రదర్శించి ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు సర్వర్ జనార్దన్, భారత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల కోసం శ్రీజ్ఞాన సరస్వతీ వర్శిటీ ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల ఆకాంక్ష అయిన శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయంను తక్షణమే ఏర్పాటు చేయాలని శ్రీజ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితి అధ్యక్షుడు నంగె శ్రీనివాస్ డిమాండ్ చేశారు.దశాబ్దాలుగా ఈ ప్రాంతం ఉన్నత విద్యకు దూరమైందని,విద్యార్థులు ఇతర జిల్లాలకు వలస వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతంగా మిగిలిపోవడానికి ఉన్నత విద్యావకాశాలు లేకపోవడమే ప్రధాన కారణమన్నారు.దేశంలోనే ప్రముఖమైన చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి కొలువైన బాసర ఈ జిల్లాలోనే ఉన్నా,సరైన విశ్వవిద్యాలయం లేకపోవడం విచారకరమన్నారు.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2009 లోనే నిర్మల్ పీజీ కళాశాలను శ్రీ జ్ఞాన సరస్వతీ యూనివర్సిటీ గా ఉన్నతీకరించి రూ 55 కోట్లు మంజూరు చేసినప్పటికీ ఆయన అకాల మరణంతో ఆ ప్రక్రియ నిలిచిపోయిందన్నారు.ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని,ముఖ్యంగా కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో కొత్త యూనివర్సిటీలు ఏర్పాటు చేయకపోగా,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పలు యూనివర్సిటీ అవకాశాలను కోల్పోయిందని విమర్శించారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి సభలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్త యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సైతం అధికారులకు ఆదేశాలిచ్చారని శ్రీనివాస్ గుర్తు చేశారు.అయితే,ఖమ్మంలో యూనివర్సిటీ ప్రక్రియ వేగంగా జరుగుతుండగా,ఆదిలాబాద్ విషయంలో జాప్య జరగడం వివక్షకు నిదర్శనమన్నారు.నిర్మల్ పట్టణంలోని పీజీ కళాశాల,దానికి అనుబంధంగా ఉన్న 25 ఎకరాల స్థలంలోనే నూతన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయవచ్చని ఆయన సూచించారు.ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోకపోతే,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు,విద్యార్థులు,మేధావులు,ఉద్యోగులు,విపక్షాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని,యూనివర్సిటీ ఏర్పాటయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని నంగె శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## మొక్కలు నాటిన విద్యార్థులు



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం వన మహోత్సవంలో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్ రావు, ఎంపివో లక్ష్మి ప్రసాద్, ఏపివో సునిత, పంచాయతీ కార్యదర్శి మహేందర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రాజ్ కుమార్, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ లక్ష్మణ్ శాస్త్రి, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెట్లను నాటడం వల్ల కలిగే పచ్చదనం, వాతావరణ సమతుల్యత, కాలుష్య నివారణ, ఇతర ప్రయోజనాలను ప్రిన్సిపల్ వివరించారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని సూచించారు.

## చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకోవద్దు..



**ప్రజాపక్షం / నందిపేట్ :** చట్టం తన పని తాను చేసుకుపోతుందని, చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకోకూడదని, చట్టంముందు అందరు సమానులేనని జిల్లా న్యాయసేవా సాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ న్యాయమూర్తి ఉదయ భాస్కర్ రావు అన్నారు. గురువారం నందిపేట్ మండలం షాపూర్, దేగాం గ్రామాలలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరు సమానులేనని అందరికి న్యాయం సమకూరాలని ఉద్దేశంతో సంఘంలో మూడు లక్షల ఆదాయానికి తక్కువ ఉన్నటువంటి కుటుంబాలకు న్యాయ సేవలు అవసరమున్న పక్షంలో పూర్తి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందన్నారు. గ్రామాభివృద్ధి కమిటిలు, విడిసిలు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి కానీ విడిసిల పేరుతో జరిమానాలు విధించడం, కుల, గ్రామ బహిష్కరణలు గావించడం సరికాదన్నారు. చట్టపరమైన చర్యలకు పోలీసు శాఖ ఉందని అన్నారు.ఆర్మూర్ ఏసిపి జె. వెంకటేశ్వర్ రెడ్డి, నందిపేట్ ఎస్ఐ శ్యామ్‌రాజ్, డిఎల్ఎస్‌సి అధికారులు, చీఫ్ డిఫెన్స్ లాయర్ రాజ్ కుమార్ సుబేదార్, ప్యానెల్ అడ్వకేట్లు, సభ్యులు నర్రా రామారావు, పిల్లి శ్రీకాంత్, ఆరేటి నారాయణ, షాపూర్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాము, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పిఆర్‌సి వెంటనే అమలు చేయాలి




**ప్రజాపక్షం/పెంచికల్‌పేట్ :** ఉద్యోగులకు పిఆర్‌సి వెంటనే అమలు చేయాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతికుమారి అన్నారు. గురువారం పెంచికల్‌పేట్ మండలంలో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 2023 జూలై 1 నుండి అమలు చేయాల్సిన పిఆర్‌సి ఇప్పటికి రెండు సంవత్సరాలు గడిచినా నివేదిక వెలువరించకపోవడం అన్యాయమని, వెంటనే పిఆర్‌సి నివేదికను బహిర్గత పరిచి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో చర్చించి అందరికి ఆమోదయోగ్యమైన ఫిట్మెంట్‌తో వెంటనే అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు జిపిఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనల్, టిజిజిఎల్ఐ ఫైనల్ పేమెంట్స్ మరియు సరెండర్ లీవ్స్ తదితర పెండింగ్ బిల్లుల అన్నింటిని వెంట వెంటనే రిలీజ్ చేయాలని, 317 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధ్యాయులకు మెరుగైన హెల్త్ స్కీమ్ తీసుకురావాలని, కేజిబివి సిబ్బంది, ఆశ్రమ పాఠశాలల సిఆర్‌టి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజకమలాకర్ రెడ్డి, నాయకులు మహేష్, సాయికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్ అనీమియా వంశపారంపర్య వ్యాధి

**ప్రజాపక్షం / జన్నారం :** సికిల్ సెల్ అనీమియా వంశపారంపర్యంగా వచ్చే రక్త సంబంధిత వ్యాధి అని, ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటే దీని ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్ అన్నారు. గురువారం జన్నారం మండలంలోని కవ్వాల్ గిరిజన బాలికా ఆశ్రమ పాఠశాలలో సికిల్ సెల్ అనీమియా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్, ఫెసిలిటేటర్లు విద్యార్థులకు వివరమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా రక్తంలోని ఎర్ర కణాలు కొడవలి ఆకారంలోకి మారి రక్త ప్రసరణలో ఆటంకం కలిగించే వంశపారంపర్య వ్యాధి. ఇది ప్రధానంగా గిరిజన సమాజాల్లో ఎక్కువగా కనిపిస్తోంది. ముందస్తు పరీక్షలు, వైద్య సలహాలు పాటించడం వల్ల దీనిని నియంత్రించవచ్చు అని తెలిపారు. అనంతరం సబ్ యూనిట్ అధికారి నాందేవ్ మాట్లాడుతూ, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు దోమ కాటుతో వ్యాపించవచ్చని చెప్పారు. గిరిజన పాఠశాలలన్నింటిలోనూ సికిల్ సెల్ అనీమియా నిర్ధారణకై రక్త పరీక్షల శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన బాలికా ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ చందర్, సూపర్ వైసర్ రాంబాబు, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, ఏఎన్ఎం స్రవంతి, హెల్త్ అసిస్టెంట్ కమలాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**ప్రజాపక్షం / తాండూర్ :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. గురువారం తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన, అన్ని విభాగాలను పరిశీలించి వైద్య సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో డెలివరీలు నిర్వహించేందుకు తగిన సౌకర్యాలు ఉన్నాయని, ఆ మేరకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్ లో పరికరాలు, మందుల లభ్యతను పరిశీలించామని, పాము కాటు, కుక్క కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే మందులు, తదితర సన్నద్ధతల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నామని తెలిపారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ఎలాంటి ఎమర్జెన్సీ కేసుకైనా వెంటనే స్పందించాలని పేర్కొన్నారు. రౌండ్ క్లాక్ వైద్యులు అందుబాటులో ఉండాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ఉపకేంద్రాల్లో సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఆశా వద్ద మందులు అందుబాటులో ఉంచాలని, ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. దూర ప్రాంతాల్లో కమ్యూనికేషన్, ట్రాన్స్‌పోర్ట్ లేని గ్రామాల నుంచి గర్భిణీలను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని, 108, 102 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. కుటుంబ సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని, తాత్కాలిక, శాశ్వత నిర్భంధాల గురించి అర్హులైన దంపతులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## గురువులకు సన్మానం

**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** గురుపౌర్ణమి సందర్భంగా ఉపాధ్యాయులను గౌరవించడం మంచి పరంపర అని బిజెపి నాయకులు తెలిపారు. గురువారం బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి ఆదేశాల మేరకు, కుమురం భీం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వలపదాసు శ్రీదేవి ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ పట్టణంలోని ఆదర్శనగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్, ద్వారకానగర్ పాఠశాలలో గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు డా.కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గురువుల కృషి వల్లే సమాజ నిర్మాణం సాధ్యమవుతోంది. వారిని గుర్తించి సత్కరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిశు మందిరల జిల్లా అధ్యక్షురాలు డా.కొత్తపల్లి అనిత, వలపదాసు రమేష్, దెబటి శ్రీనివాస్, కొండా తిరుపతి, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## కుల సంఘాల సంక్షేమానికి కృషి



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** కుల సంఘాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అన్ని కులాల ప్రజల ఆర్థికాభివృద్ధికి ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పడుతుందని ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి అన్నారు. గురువారం ఏ.ఈ. నితీష్‌తో కలిసి కుల సంఘాలు మాదిగ చిన్న సంఘం, నాయకపు చిన్న సంఘం, గంగపుత్ర సంఘం, మాల సంఘం, మేదరి సంఘం, ముస్లిం మైనార్టీ సంఘాలను పరిశీలించి ఏ.ఈతో భవనాలకు కొలతలు తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి సాధిస్తు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. చేపూర్, పల్లె గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, రామ్‌సన్, తాజా మాజీ సర్పంచ్ ఇందూరు సాయన్న, మాజీ ఎంపిటిసి జన్నేపల్లి గంగాధర్, ఓబిసి మండల అధ్యక్షుడు మాజీ ఉపసర్పంచ్ కటిక శ్రీనివాస్, సొసైటీ మాజీ డైరెక్టర్ సారంగ శాంతికుమార్, న్యాయవాది చరణ్, దుబ్బామీది సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది శ్యాంబాబుకు సన్మానం



**ప్రజాపక్షం /నిజామాబాద్ అర్బన్ :** విద్యార్తి సంఘాల్లో పనిచేసిన అనుభవాన్ని, ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ ప్రజల సమస్యలపై ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకొని నేడు న్యాయవాద వృత్తి కొనసాగిస్తు, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న న్యాయవాది శ్యామ్ బాబుకి మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ పదవి రావడం ఎంతో ఆనందాన్నిస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రఘురాం అన్నారు. గురువారం న్యాయవాది శ్యామ్‌బాబుకి మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ పదవి లభించిన సందర్భంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఏఐపిఎస్‌యు జిల్లా కార్యదర్శి బోడ అనిల్‌తో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐపిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ సింగ్ ఠాకూర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళాశక్తి వేడుకల్లో నిర్మల్ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ఇందిరా మహిళా శక్తి సంబరాలు బుధవారం హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతి బాపూలే ప్రజా భవన్‌లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి,పంచాయతీరాజ్,శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క,రవాణా శాఖ మంత్ర పొన్నం ప్రభాకర్,సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ,మహిళల సాధికారికంలో నిర్మల్ జిల్లా రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తోందని,బ్యాంకు లింకేజీ,రుణాల వితరణ,వసూలు వంటి అంశాలో నిర్మల్ జిల్లా అగ్రగామిగా ఉందని అన్నారు.రాష్ట్రంలోని ఇతర జిల్లా మహిళా సంఘాలు నిర్మల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాల్ని నిర్మల్ జిల్లా మహిళలు సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు.సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ,నిర్మల్ మహిళా సంఘాలు అన్ని రకాల రుణాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చెందుతున్నాయి.బ్యాంకు లింకేజీ, రుణాల వితరణ,వసూలు లలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందుతున్నాయి,ఇప్పటికే ఎన్నో అవార్డులు కూడా సాధించాయని పేర్కొన్నారు. ఈవేడుకలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి,జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు,మహిళా సంఘాల బృందాలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన అధికారి శేఖరకు సన్మానం



**నేరడిగొండ:** మండల నూతనంగా అధికార బాధ్యతలు తీసుకున్న అభివృద్ధి అధికారి ఎస్. శేఖర్‌ని మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మెమెంటు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. జిల్లా ఉపాధ్యక్షుడు కుర్మ నారాయణ,స్వామి మండల అధ్యక్షుడు నక్క మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

## మూత పడ్డ పాఠశాల పునః ప్రారంభం

**ప్రజాపక్షం/బైంసా :** గత 12 సంవత్సరాల క్రితం మూత పడ్డ బాబుల్ గాం ప్రభుత్వ పాఠశాల పునః ప్రారంభం కానుంది.ఇదే విషయం పై ఎమ్మెల్యే నివాసం లో ఎమ్మెల్యే పవార్ రామ రావ్ పటేల్ మండల విద్యాధికారి సుభాష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమణారావ్ తో సమావేశం అయ్యారు.పాఠశాల కల్పించాల్సిన సౌకర్యాలు,మారమ్మత్తులకు నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే చెప్పారు.12 సంవత్సరాల తరువాత ప్రభుత్వ పాఠశాల ప్రారంభం కానుండడం తో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ముదిరాజ్‌ల సంక్షేమానికి పెద్దపీట

**ప్రజాపక్షం/బైంసా:** ముదిరాజ్ ల సంక్షేమానికి తన వంతుగా పాటుపడతానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు.గురువారం బైంసా మండలంలోని కామోల్ గ్రామం లో రూ.12 లక్షలతో నిధులతో నిర్మించనున్న పెద్దమ్మ తల్లి ఆలయానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.దశలవారీగా ఆలయాన్ని అభివృద్ధి పరచనున్నట్లు చెప్పారు. కామోల్, కుంసర గ్రామాల మధ్యలో ఆలయం నిర్మించడంతో భక్తులకు మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు.పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం అందరికీ ఉండాలని రైతులంతా సుఖసంతోషాలతో, ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు మన సమస్యలను దృష్టికి తీసుకురాగా,సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి పాటుపడతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు.కార్యక్రమంలో మండల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సర్వత్రా ఘనంగా ముగిసిన వ్యాస పౌర్ణమి వేడుకలు





**ప్రజాపక్షం/బాసర :** బాసరలోని ప్రసిద్ధ శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో గురు పౌర్ణమి ఉత్సవాలు



గురువారం తో ఘనంగా ముగిశాయి.ఉత్సవాల చివరి రోజున ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అమ్మవారిని దర్శించుకుని, వ్యాసమహర్షికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే పవార్ రమారావు పటేల్ కు ఆలయ అధికారులు,వైదిక బృందం ఘన స్వాగతం పలికారు.ఆయన స్థానిక నాయకులు,ఆలయ అధికారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ వైదిక బృందం చేత ప్రత్యేక కుంకుమార్చన పూజలు చేయించుకున్నారు.

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలో పలు గ్రామాలలో గురుపౌర్ణమి ఉత్సవాలు ఘనంగా జరిగా



యి. కేదారేశ్వర ఆశ్రమంలో సాయిబాబా మందిరంలో గురువారం భక్తులు బాబాను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రత్యేకపూజలు, అభిసేకం జరిపారు. భక్తులకు ప్రసాదాలు ఆలయ నిర్వాహణ కమిటి అందజేసింది. అలాగే ఆశ్రమంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. మల్లారం గ్రామంలో దత్తాత్రేయ విగ్రహానికి పూజలు అర్చనలు చేశారు. తల్వేద గ్రామంలో సాయిబాబా ఆలయాన్ని అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలను ఘనంగా జరిపారు.

**మందమరి :** గురు తత్వం ఆధ్యాత్మిక మార్గంలో ఎనలేని శక్తి అని భావిస్తూ, మందమరిలోని శ్రీ త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య ఆలయంలో గురు పౌర్ణమి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం 10 గంటలకు శ్రీ గురు మంత్ర పారాయణంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం వల్లభ మహాగణపతి పూజ, లలిత సహస్రనామ పారాయణ, వారాహి, రాజశ్యామల హవనాలు శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు వైదిక మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. శ్రీ గురుపాదుకల అభిషేకం, పుష్పార్చన అనంతరం తీర్థప్రసాద వితరణ జరిపారు.ఆలయ పూజారి సతీష్ భవాని, శ్రీ గురు తత్వం ఎలా ఆధ్యాత్మికంగా మార్గదర్శకం అవుతుందో అన్న అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బోధన్:** గురుపౌర్ణమి మహోత్సవాన్ని బోధన్ పట్టణంలోని సాయిబాబా ఆలయం లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయిబాబా భక్తులు అభిషేక, అర్చనలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. మధ్యాహ్నం సాయిబాబా హారతి, అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కులకర్ణి అశోక్ రావు, కోశాధికారి పబ్బ మురళి, సభ్యులు పాల్గొన్నారు.

**ఎడపల్లిం:** ఎడపల్లి మండల కేంద్రంలో గల సాయిబాబా ఆలయంలో, జాన్కంపేట్ గ్రామ శివారులోని స్వయంభూ శివాలయంలో గురుపౌర్ణమిని పురస్కరించుకొని గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువుల ఆశీస్సులతోనే ఎంతవారైన కూడా తమ గమ్యస్థానాలకు చేరుకునే వీలు కలుగుతుందని, గురువులను పూజించుకోవడం గొప్పవరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. పలువురు ఉపాధ్యా యులను ఆలయ నిర్వహకులు సన్మానించారు.ఓ వికలాంగురాలు చేసిన నృత్యం ఆకట్టు కుంది. ఆమెను సత్కరించారు.

**మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోగురుపౌర్ణమివేడుకలు సాయిబాబా మందిరంలో నిర్వహించారు. సాయిబాబా ఆలయంలో ఉదయం నుంచే భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుకుండా ఆలయ కమిటీ సభ్యులు తగుచర్యలు తీసుకున్నారు. ఈ సాయిబాబా ఆలయంలో భక్తుల కోరిన కోర్కెలు తీర్చే ఆలయంగా భక్తులు విశ్వసిస్తారు. ఆలయ ప్రాంగణం సాయి నామస్మరణతో మారుమోగింది.



## దిలావర్‌పూర్ పిహెచ్‌సి పరిశీలన

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :**జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డా.రాజేందర్ ఈ రోజు దిలావర్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (సీహెచ్‌సీ) సందర్శించారు.ఆయన పీహెచ్‌సీ వైద్యాధికారిణి డా.ప్రియాంకను కలిసి సీజనల్ వ్యాధులు,మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తు తం జ్వరాల వ్యాప్తి ఎక్కువగా ఉన్నందున పరిపరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా జ్వరాలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డా.రాజేందర్ సూచించారు.ప్రోగ్రామ్ అధికారి డా.సౌమ్య,జిల్లా మాస్ మీడియా అధికారి బారే రవీందర్,పీహెచ్‌సీ సిబ్బంది,సీహెచ్‌ఓ రాజేశ్వర్,ఎంపీడీఓ అరుణారాణి,ఎంపీఓ గోవర్ధన్,ఈఓ చంద్రశేఖర్,పంచాయతీ రాజ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలు అద్భుతం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** బెస్ట్ డాక్టర్స్ అవార్డ్స్ అందుకున్న స్వప్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్లు స్వప్న,శశికాంత్‌లను 57 ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంధం గంగాధర్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన స్వప్న హాస్పిటల్ అందిస్తున్న సేవలను కొనియాడారు.ఎమ్మార్పీస్ జిల్లా కన్వీనర్ కొలగాని రాజు మాట్లాడుతూ,గత కొన్ని సంవత్సరాలుగా స్వప్న హాస్పిటల్ చేస్తున్న సేవలను గుర్తించి అవార్డు ఇచ్చిన సుమన్ టీవీకి కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా హాస్పిటల్ మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బాపన్న,సాయినాథ్,బేడ బుడగ జంగం జిల్లా ప్రచార కార్యదర్శి తెలంగాణ ధూంధాం కళాకారుడు దరువు భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## వివికి గౌరవ వేతనం

**ప్రజాపక్షం/సోన్ :** మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కలిసి ఇద్దరు వివిలను గురువారం నియమించారు.జూన్ 30వ తేదీన ఇద్దరు ఉపాధ్యాయులు పదవి విరమణ పొందడంతో ఉపాధ్యాయులు కొరత ఏర్పడింది.దీన్ని తీర్చడానికి గ్రామస్తులు సర్పంచ్ కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు.నియమించినటువంటి వివికి 10 నెలల పాటు గౌరవ వేతనం ఇవ్వడానికి మాజీ సర్పంచ్ బర్మ లక్ష్మి రాజ నర్సయ్య ముందుకు వచ్చి చెక్కును ప్రధానోపాధ్యాయులకు అందించారు. వీరిని గ్రామస్తులు అభినందించారు.ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు ఉపాధ్యాయులు మంగమ్మ, రాధ విడిసి చైర్మన్ రవి,లక్ష్మారెడ్డి వీవీలు మౌనిక రాణి పాల్గొన్నారు.

## జమ్లంలో బిజెపి కార్యకర్త మృతి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** అనారోగ్యంతో మరణించిన జమ్లం బిజెపి కార్యకర్త నాగార్జున అంత్యక్రియలు గురువారం జరిగాయి. బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, కూరేళ్ల శ్రీధర్, మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, నాయకులు గెంట శ్రీనివాస్, మల్లెపూల శ్రీనివాస్, నర్సింలు, సాయి, వెంకటేష్, రాకేష్ గౌడ్, శ్రీను, ప్రేమ్‌కుమార్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# వందశాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

ప్రజాపక్షం/బోధన్‌: విద్యార్థులకు మంచి విద్యను బోధించి వందశాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మానవ మనుగడకు నీరు గాలి ఆహారం ఎంతో ముఖ్యమని, స్వచ్ఛమైన గాలి రావాలంటే చెట్ల వల్లనే సాధ్యమవుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యా సంస్థలను మెరుగు పర్చేందుకు కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ప్రత్యేకమైన కోర్సులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వపాఠశాల, కళాశాలలో



రాష్ట్ర ప్రభుత్వం అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను బోధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ ఛైర్మన్ రాజిరెడ్డి, టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, బోధన్ ఏసీపి శ్రీనివాస్, తహసీల్దార్ విఠల్, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, మార్కెట్ కమిటీ ఇన్‌ఛార్జి ఛైర్మన్ చీల శంకర్, నాయకులు నాగేశ్వర రావు, పాషా మోహినోద్దీన్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆనంపల్లి ఎల్లయ్య, తూము శరత్ రెడ్డి, దాము, అల్లే రమేష్, నాయకులు, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐ రాముకు సన్మానం

ప్రజాపక్షం/మోర్తాడ్‌:నిజామాబాద్‌జిల్లా మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ గ్రామస్తులు మోర్తాడ్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన ఎస్ఐ రామును గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐకు శాలువా కప్పి ఘనంగా సన్మానించామని పెండెం శ్రీనివాస్ తెలిపారు. వడ్యాట్ గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

### బాధిత కుటుంబాలకు పరామర్శ

బాల్కోండ నియోజకవర్గంలోని భీమ్‌గల్, కమ్మర్ పల్లి మండలాలలో వివిధ కారణాలతో మృతి చెందిన పలు కుటుంభ సభ్యులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరా మర్శించారు. భీమ్‌గల్ మండలంలోని బడా భీమ్‌గల్‌లో బక్కనోళ్ల సతీష్, మహేంధర్, ప్రేమ్‌చంద్, మల్లెల శ్రీకాంత్ కుటుంభాలను పరామర్శించారు. మెండోరాలోమాజీ సర్పంచ్ రాజేంధర్‌ను పరామర్శించి అదే గ్రామానికి చెందిన ముత్తేన్న దగ్గరి బంధువు మరణించడంతో వారి కుటుంభ సభ్యులకు పదివేల ఆర్థిక సహయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య, మాజీ జడ్పిటిసి రవి,మాజీ ఎంపిపి మహేష్ బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## నిర్మాణంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



ప్రజాపక్షం/నిజాంసాగర్:నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి గ్రామపంచాయతీ పరిధిలో లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నిజాంసాగర్ మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్ గురువారం పరిశీలించారు. ఆయన లబ్దిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని, బేస్‌మెంట్ త్వరగా పూర్తి చేసిన వారికి డబ్బులు ఇప్పించాలని పంచాయతీ కార్యదర్శి భీంరావును ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలం కావడంతో పారిశుధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు మురికి కాలువలు పూడికతీత, రోడ్లపై చెత్తా చెదారం లేకుండా శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శి భీంరావును ఆదేశించారు.

## పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి



ప్రజాపక్షం/బోధన్‌: పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బోధన్ పట్టణంలో లక్షకు పైగా జనాభా ఉందని, జనాభాకు తగ్గట్టుగా శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పట్టణ ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పట్టణంలో మున్సిపల్ పరిధిలోని దుకాణ సముదాయాలు ఒకరు అద్దెకు తీసుకొని మరి ఒక్కరికి అద్దెకు ఇస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహిస్తూ పన్ను వసూళ్లపై దృష్టి పెట్టాలన్నారు. పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరిస్తూ సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమి ఛైర్మన్ తాహెన్ బిన్ హందాన్, మున్సిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, డిఈ యోగేష్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎల్లయ్య, మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## 71మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు



### ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ప్రజాపక్షం/మాక్లూర్‌: మండలంలోని మదన్‌పల్లి గ్రామంలో బోర్‌వెల్ పనులు గురువారం ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ప్రారంభించి వనమహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులద



న్నారు. అనంతరం వనమహోత్సవంలో మొక్కలు నాటి రైతువేదిలో 71 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశామన్నారు. ఇరిగేషన్ భూములను గుర్తించాలని, కబ్జాకు గురైన భూములపై ఉక్కుపాదం మోపాలని చెరువుల దగ్గర బఫర్ జోన్‌లో నిర్మాణాలకు కట్టడాలకు అనుమతి ఇవ్వకూడదని, చెరువులకు కబ్జా కాకుండా చూసే బాధ్యత అధికారులదని ఇందిరమ్మ లబ్ధిదారులు కొందరు ఎందుకు కట్టుకోవడం లేదని వారికి కట్టుకునేలా ప్రోత్సహించాలని లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా డ్రైనేజీలు పరిసరాలు పరిశుభ్రత పాటిస్తూ ఉండాలని, వర్షాలకు పురాతన ఇల్లు ఉన్న వారు వాటిని ఖాళీ చేయించాలని నోటీసులు ఇవ్వాలని అధికారులను కోరారు. అక్రమ మైనింగ్ జరగకుండా నిరంతరం నిఘా వేస్తూ పోలీసు రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యేఅన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఒకరు ఆత్మహత్య



ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండల కేంద్రంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా మనస్తాపం చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు. ఎడపల్లి గ్రామానికి చెందిన జడల భూమయ్య అనే వ్యక్తి గురువారం పులి చెరువు వద్ద ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. జడల భూమయ్య భార్య జడల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం... వారి పిల్లల వివాహాలకు చేసిన అప్పుల కారణంగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ అప్పులు దాని వల్ల కలిగిన మనస్థాపంతోనే భూమయ్య ఈ నిర్ణయం తీసుకున్నారని ఆమె పేర్కొన్నారు. జడల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎడపల్లి ఎస్ఐ ముత్యాల రమ తెలిపారు. మృతుడు భూమయ్య మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో ఎడపల్లి గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## నేర రహిత సమాజమే లక్ష్యం

### పిడి యాక్ట్ అమలుకూ వెనుకాడం : ఎసిపి రవికుమార్

ప్రజాపక్షం/మందమర్రి :నేరాల నిర్మూలన, మత్తు పదార్థాలపై కఠిన చర్యలే మా ధ్యేయమని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ స్పష్టం చేశారు. అవసరమైతే పిడి యాక్ట్ కూడా అమలు చేస్తామని తెలిపారు. గురువారం మందమర్రి పట్టణంలోని విద్యానగర్, చెంచు కాలనీల్లో పాత నేరస్తులు, రౌడీషీటర్లు, సంఘవిద్రోహ శక్తులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేరాలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిరంతర నిఘా కొనసాగుతుందని చెప్పారు. పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. గంజాయి రవాణా, వినియోగం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నామని, ఎవరైనా మత్తు పదార్థాల వాడకాన్ని ప్రోత్సహించినా, అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పిడి యాక్ట్ ప్రకారం కేసులు కూడా నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఎసిపి స్వయంగా కాలినడకన కాలనీల్లోకి వెళ్లి షీటర్ల ఇంటివద్ద వారికి హితబోధ చేశారు. సమాజంలో మంచిగా జీవించండి అంటూ ప్రత్యక్షంగా వారితో మాట్లాడారు. అనంతరం, సిఐ శశిధర్ రెడ్డి నేతృత్వంలో పాత బస్టాండ్ వద్ద నాకాబందీ నిర్వహించారు. ఈ సమయంలో సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు గుర్తించి సీజ్ చేశారు. బ్లాక్ ఫిల్మ్ ఉన్న వాహనాలపై జరిమానాలు విధించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు రాజశేఖర్ పటేల్ (మందమర్రి), ప్రవీణ్ (కాసిపేట), ఆంజనేయులు (దేవాపూర్), అదనపు ఎస్ఐ శ్రీనివాస్ (మందమర్రి), పోలీసు సిబ్బంది, ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.